నేడు కార్తీక దీపోత్సవం

మణికొండ: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మణికొండ మున్సిపాలిటీ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. కార్తీక దీపోత్సవం అలకాపూర్ టౌన్‌షిప్ ఎంజీ పార్కులో ఆదివారం ఉదయం 6.30గంటలకు చండీహోమం, సాయంత్రం 5గంటలకు దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి.శ్రీధర్‌లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు రెడ్డి సంఘం కార్తీక వనభోజనాలు

మణికొండ: మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనబోజన మహోత్సవాన్ని నార్సింగిలోని కేవీఎంఆర్ గార్డన్స్‌లో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు కె.నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బిక్షకుంటి వారితో రెడ్ల చరిత్ర కథ ఉంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డీలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

కార్యకర్తల సమష్టి కృషితోనే మెజార్టీ



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సన్మానించిన కౌన్సిలర్ మేకల వెంకటేష్‌ముదిరాజ్

శంషాబాద్: కార్యకర్తల సమష్టి కృషితోనే మరోసారి మంచి మెజార్టీతో విజయం సొంతమైందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం పదిహేడో వార్డు కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సిద్ధాంతి బస్తీ, కూరగాయల మార్కెట్ అడ్తిదారుల సంఘం నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాల్గోసారి విజయం అందించిన ఓటర్ల నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

సైక్లింగ్‌లో పతకం సాధించిన సహస్ర



మణికొండ: సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జార్ఖండ్‌లో జరుగుతున్న సైక్లింగ్ పోటీలలో మణికొండ మున్సిపాలిటీ, అలకాపూర్ టౌన్‌షిప్‌కు చెందిన సహస్ర పాల్గొన్నారు. శనివారం జరిగిన పోటీలలో తెలంగాణ తరపున పాల్గొని జాతీయ స్థాయిలో 9వ ర్యాంక్‌ను సాధించింది. దాంతో ఆమె తండ్రి చికిలం శ్రీధర్, తల్లి స్రవంతిలను అలకాపూర్ టౌన్‌షిప్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంశీతో పాటు టౌన్‌షిప్ వాసులు అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని పోటీలలో పాల్గొని వారు ఆకాంక్షించారు.

జీవిత లక్ష్యాలను చేరుకోవాలి



విద్యార్థినిలకు ధృవపత్రాలను అందజేస్తున్న ప్రిన్సిపాల్ నర్మద

మణికొండ: జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ కళలను సాకారం చేసుకోవాలని శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్మద అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ, వట్టినాగులపల్లిలోని కళాశాలలో బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు గ్యాడ్యుయేషన్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... జీవితంలో మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే అందుకు అవసరమైన ఉన్నత విద్యను అభ్యసించాల్సిన అవసరం ఉంటుందన్నారు. అలాంటి విద్యను అందుకున్న విద్యార్థులకు అనేక సంస్థలు ఉద్యోగాలు ఉచ్చేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న 'మనూ' ప్రొ.అఫ్రోజ్‌ఆలమ్

రాయదుర్గం: ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల ప్రకటన భారతదేశంతోపాటు చాలా దేశాల రాజ్యాంగాలకు స్ఫూర్తిదాయకమని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అఫ్రోజ్ ఆలమ్ పేర్కొన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ సఫారీనగర్‌లోని న్యూబ్లూమ్ హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ అధ్యక్షతన మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నినాదం 'అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల ప్రకటన వచ్చిందన్నారు. కొంత మంది సంఘసంస్కర్తల కృషి ఫలితంగా ఈ మానవ హక్కులు ఉద్భవించాయని గుర్తు చేశారు.సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు పౌర సమాజం చైతన్యవంతమైన మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. పాఠశాల హెచ్‌ఎం కిరణ్, అధ్యాపకులు అసోసియేషన్ సభ్యులు విష్ణుప్రసాద్, శివరామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కు చెల్లించుకున్న ఆర్టీసీ కార్మికులు

చాంద్రాయణగుట్ట: ఆర్టీసీ కార్మికులకు అన్యాయం చేయడంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటమి పాలయ్యారని ఫలక్‌నుమా బస్సు డిపో కార్మికులు పేర్కొన్నారు. కేసీఆర్ ఓటమి చెంది.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమ్మవారి ఆలయంలో 51 కొబ్బరికాయలు కొడుతానని మొక్కుకున్న ఆర్టీసీ డ్రైవర్ విష్ణువర్ధన్‌రెడ్డి..శనివారం తోటి కార్మికులతో కలిసి డిపో ఆవరణలో ఉన్న దుర్గామాత అమ్మవారి ఆలయంలో 51 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం తిరిగి యూనియన్లను అందుబాటులోకి తీసుకురావాలన్నా రు. ఈ కార్యక్రమంలో రవీందర్, గులాం, గౌస్, మహ్మద్ కరీముద్దీన్, చారి, చెన్నయ్య, విజయలక్ష్మి, సునీత, రమాదేవి, సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

జీఎన్ఐటీఎస్‌లో మాక్ పార్లమెంట్

గోల్కొండ: విద్యార్థి దశ నుంచే భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని న్యూ ఢిల్లీలోని సౌత్ బ్లాక్ విశ్రాంత సివిల్ సర్వెంట్, కిస్సన్ ల్యాబ్స్ కోఫౌండర్ కిషోర్ పోరెడ్డి అన్నారు. శనివారం షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ విద్యార్థినులు మాక్ పార్లమెంట్ నిర్వహించారు. దీనిని ప్రారంభించిన కిషోర్ పోరెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రియాంబుల్ ప్రతి ఒక్క విద్యార్థికి తెలిసి ఉండాలని అన్నారు. భారత దేశంలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని చట్టసభల్లో వారికి రిజర్వేషన్లు కూడా కల్పించబడ్డాయన్నారు. ఈ అవకాశాన్ని ఉన్నత చదువులు చదివిన యువతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామలింగా రెడ్డి, డాక్టర్ మాధవీలత, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ అనురాధా, డాక్టర్ ఉదయభాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రయాణికురాలికి జీరో టికెట్ ఇస్తున్న కండక్టర్



ఆరాంఘర్‌లో మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆర్టీసీ అధికారులు



ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న డిపో మేనేజర్ ,తదితరులు

'మహాలక్ష్మి'కి ఆదరణ భళా

- మహాలక్ష్మి పథకం ప్రారంభం
- పథకం బాగుంది అంటున్న మహిళ ప్రయాణికులు



జెండా ఊపి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ మౌనిక, డిపో మేనేజర్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండోవ రోజే రెండు పథకాలను ప్రారంభించింది. ఒకటి మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సులలో ఉచిత ప్రయాణం. రెండోవది రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10లక్షల వరకు వైద్య సహాయం కింద సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. మహిలక్ష్మి పథకం ద్వారా ఆరాంఘర్ చౌరస్తాలో వివిధ జిల్లాలకు వెళ్లే బస్సులను హైదరాబాద్-1 డిపో మెనేజర్ బీ. క్రిష్టారెడ్డి, తోటి సిబ్బందితో కలసి జెండా ఊపి ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు, విద్యార్థినీలు రాష్ట్రం నలుమూలల టికెట్ లేకుండా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. మహిళ ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొకుండా తగినన్ని బస్సులు ఆర్టీసీ నడిపించబోతున్నదని తెలిపారు. ఆరాంఘర్ ప్రాంతం నుండి ప్రతి రోజు వేల సంఖ్యలో ఇతర జిల్లాలకు ప్రయాణం చేస్తుంటారని విద్యార్థులు, వృద్ధులు, ఉద్యోగస్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు. మహాలక్ష్మి పథకం గురించి తెలియని వారికి మైకులో అనౌన్స్‌మెంట్ చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ రెడ్డి డిప్యూటి సూపరిండెట్ జయంత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఎం. గౌడనాయక్, డిప్యూటి సూపరిండెంట్ షాద్‌నగర్ డిపో వెంకట్‌రాములు బస్ భవన్ ఎస్ ఏ,ఎన్ క్రిష్ణ అకౌంటెంట్ మహబుబ్ నగర్ ,ఎండీజే పాషా ఆర్‌ఎం రంగారెడ్డి జిల్లా,ఎంఎస్ రెడ్డి ఆసీ ఎంజీబీఎస్ ,ఎస్ ఎస్ రావు ఆరాంఘర్ పాయింట్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణం కొరకు ఉద్దేశించిన మహాలక్ష్మీ పథకాన్ని శనివారం ప్రారంభించింది. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ డిపోలో సబ్ ఇన్‌స్పెక్టర్ మౌనిక డైరీఫామ్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనాథ్, అసిస్టెంట్ మేనేజర్ రవి కుమార్, మెకానికల్ ఇంజనీర్ నీలిమ, రాజేంద్రనగర్ డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్: సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మహిళలకు తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థలో ఉచితంగా ప్రయాణం చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళవారం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండి ప్రవీణ్‌రెడ్డి, మహేందర్, రమాదేవి, రమేశ్, బోయ సంగప్ప తదితరులు పాల్గొన్నారు.



ప్రయాణికులకు కార్డు అందజేస్తున్న దృశ్యం

మహాలక్ష్మి పథకం అద్భుతం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. మహిళలకు బస్సులలో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు, కొన్ని బస్సులు పెంచితే బాగుంటుందని నా అభిప్రాయం.

– కోమకుల సంధ్య,మైలార్‌దేవ్‌పల్లి

డబ్బులు ఆదా అవుతున్నాయి



మార్కండేయనగర్ నుంచి సిటీకి వెళ్లి వచ్చాను. బస్సులో టికెట్ అడుగలేదు. ఉచిత ప్రయాణం ఆనందంగా అనిపించింది. గతంలో మహిళలు టికెట్ కోసం చిల్లర లేక ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్లం. ఇప్పుడు ఫ్రీగా తీసుకెళ్తుంటే చార్జీలు మిగిలిపోతున్నాయి.

– కోట లక్ష్మి,మార్కండేయనగర్

బస్సు పాస్‌ల డబ్బులు మిగిలాయి



మహిళ విద్యార్థినిలకు బస్సు చార్జీల భారం పూర్తిగా తగ్గిపోయింది. బస్సు పాస్ రూపంలో తల్లిదండ్రులకు తలకు మించిన భారం ఉండేది. పాస్ కోసం బస్సు స్టేషన్‌లో బారులు తీరి బస్‌పాస్ తీసుకునేవాళ్లం ఉచ్చిత ప్రాయానంతో సమయం, మనీ సేవ్ అవుతుంది. హాట్సాఫ్ కాంగ్రెస్ సీఎం.

– నిహారిక,మధుబన్ కాలనీ

ఇచ్చిన హామీలు నేరవేర్చాలి



ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం ఆనందంగా ఉన్నది. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం సురక్షితంగా ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చితే కాంగ్రెస్ పక్షానే ఉంటాం.

– యాదమ్మ,టీఎస్జీవోస్ కాలనీ

అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

బండ్లగూడ: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ హైదర్షాకోట్ పాత గ్రామంలో జరుగుతున్న మంచినీటి పైపులైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పనుల్లో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి తదితరులున్నారు.

వృద్ధాశ్రమానికి చేయూత



నిత్యావసర వస్తువులను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్

మణికొండ: సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మణికొండ మున్సిపాలిటీ కేంద్రం, హుడా కాలనీలో ఉన్న ఎస్ఆర్ఆర్ వృద్ధాశ్రమానికి నెలకు సరిపడ సరుకులను శనివారం మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్‌ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉంటున్న వారికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామన్నారు. సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎం.జితేందర్, కిరణ్‌కుమార్, ఇందిర, ముత్యాలు, తాజుద్దీన్, కె.సతీష్, మహేష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, పృథ్వీరాజ్, ప్రభావతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికంతోనే ఆనందం



రథయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న మధు పండిత దాస

మణికొండ: ప్రతి ఒక్కరు జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకుని ఆనందంగా జీవించాలని అక్షయపాత్ర ఫౌండేషన్ చైర్మన్ మధు పండితదాస అన్నారు. శనివారం సాయంత్రం గండిపేట చౌరస్తా నుంచి కోకాపేటలో నిర్మాణంలో ఉన్న హెరిటేజ్ టవర్ నిర్మాణ స్థలం వరకు శ్రీరాధా గోవింద రథయాత్రను ఆయన స్థానిక ఎమ్మెల్యే టీ. ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించాలని అనుకుంటారని, ఆ సంతోషం భగవంతుని సన్నిదిలోనే లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నేటి సమాజంలో ఎంతో అవసరమని, హెరిటేజ్ టవర్ నిర్మాణం తన నియోజకవర్గంలో జరగుతుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రథంపై అందంగా అలంకృతులైన శ్రీరాధా గోవిందులను భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారు. రథయాత్ర ముందు బేసిల్ వుడ్స్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన భక్తిరస నృత్య, నాటక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర అధ్యక్షులు సత్యగౌర చంద్రదాస, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, నార్సింగి మున్సిపల్ చైర్మన్ డి.రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ జి.వెంకటేష్‌యాదవ్‌లు పాల్గొని రథాన్ని లాగారు.



రథంపై ఊరేగుతున్న శ్రీరాధాగోవిందులు

ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ



సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నరేందర్ ముదిరాజ్, మహిళలు

రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆరాంఘర్ బీజేఆర్ చౌరస్తాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కస్తూరి నరేందర్ మాట్లాడుతూ...సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఆరు పథకాలలో భాగంగా శనివారం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రెండు పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందని తెలియజేయడానికి ప్రగతిభవన్ ప్రజా భవన్‌గా మార్చడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ధనుంజయ, మహ్మద్ ఖాలేద్, బాల్‌రాజ్, డేవిడ్, మహ్మద్ ఇస్మాయిల్, తాజుద్దీన్, నరసింహా యాదవ్, శ్రీరాములు, రాజ్ కుమార్, బొల్లా వెంకటేశ్, సుధాకర్, ఓంప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.



నేడు వట్టినాగులపల్లిలో అయ్యప్ప మహాపడిపూజ

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలోని ఎంఎల్ఆర్ గార్డన్స్‌లో అయ్యప్పస్వామి 18వ మహాపడిపూజను నిర్వహిస్తున్నట్లు గురుస్వామి మన్నె శ్రీనివాస్ తెలిపారు. గురుస్వామి గణపతిరావు స్వామీజి ఆశీస్సులతో ఆనంద్‌చారి గురుస్వామి చేతుల మీదుగా ఉదయం 9గంటలకు పూజ ప్రారంభమవుతుందన్నారు. పూజ సందర్భంగా గౌరినందన భక్త సమాజం ఆధ్వర్యంలో భజన, మన్నె మల్లమ్మ నిర్వహించే అన్నదానం కార్యక్రమాలు ఉంటాయన్నారు. అయ్యప్ప స్వామి మాలాధారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాళీమందిర్ చౌరస్తలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, హరికృష్ణ, నవీన్‌ముదిరాజ్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్

శంషాబాద్: సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్ శనివారం తన జేవైఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియాకు ఇక్కడి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ఆమె ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. కార్యక్రమంలో సంజయ్‌యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా పడిపూజ

రాజేంద్రనగర్: బుద్వేల్‌లోని వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద రాము గురుస్వామి ఆధ్వర్యంలో 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితరులు

ప్రకటన

[illegible] Backwood Sanjeev Kumar, S/o. Keshava Rao, [illegible] 44 [illegible] 8 2 334/1/1. [illegible] 12, [illegible] 500034.

1) [illegible] 40 [illegible] 5-134, [illegible] 501501.

[illegible] 188/[illegible]/1, [illegible] 1.30 [illegible]

2) [illegible] 69 [illegible] 5-105, [illegible] 501501.

[illegible] 133/[illegible]/1. [illegible] 4 [illegible] 1 [illegible]

3) [illegible] 42 [illegible] 2 23. [illegible] 501501

[illegible] 7 [illegible]

సం/- ఎ. రాజేందర్ రెడ్డి, [illegible] [illegible] 9701542885.